ఎఫెసీయులకు 5:22-24 స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి. 23 క్రీస్తుసంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. 24 సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.

ఎఫెసీయులకు 5:31,33 ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు. 33 మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింప వలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను.

1 కొరింథీయులకు 7:3 భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడుప వలెను.

1 కొరింథీయులకు 7:34 అటువలెనే పెండ్లికాని స్త్రీయు కన్యకయు తాము శరీరమందును ఆత్మయందును పవిత్రురాండ్రయియుండుటకు ప్రభువు విషయమైన కార్యములనుగూర్చి చింతించుచుందురు గాని పెండ్లియై

కొలొస్సయులకు 3:18 భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి; ఇది ప్రభువునుబట్టి యుక్తమైయున్నది.

1 తిమోతికి 2:11-15 స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధే యతతో నేర్చుకొనవలెను. 12 స్త్రీ మౌనముగా ఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను, పురుషునిమీద అధి కారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. 13 మొదట ఆదాము తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? 14 మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను. 15 అయినను వారు స్వస్థబుద్ధికలిగి, విశ్వాసప్రేమ పరిశుద్ధతలయందు నిలు కడగా ఉండినయెడల శిశుప్రసూతిద్వారా ఆమె రక్షింప బడును.

ఆదికాండము 3:16 ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించె దను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను.

1 పేతురు 3:1,2 అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి; 2 అందువలన వారిలో ఎవరైనను వాక్య మునకు అవిధేయులైతే, వారు భయముతోకూడిన మీ పవిత్రప్రవర్తన చూచి, వాక్యము లేకుండనే తమ భార్యల నడవడివలన రాబట్టబడవచ్చును.

తీతుకు 2:1-5 నీవు హితబోధకనుకూలమైన సంగతులను బోధిం చుము. 2 ఏలాగనగా వృద్ధులు మితానుభవముగలవారును, మాన్యులును, స్వస్థబుద్ధిగలవారును, విశ్వాస ప్రేమ సహనములయందు లోపములేనివారునై యుండవలె ననియు, 3 ఆలాగుననే వృద్ధస్త్రీలు కొండెకత్తెలును,మిగుల మద్యపానాసక్తులునై6 యుండక, ప్రవర్తనయందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవునివాక్యము దూషింపబడకుండునట్లు, 4 ˛ివనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, 5 మంచి ఉపదేశముచేయువారునై యుండవలె ననియు బోధించుము.

సామెతలు 12:4 యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము సిగ్గు తెచ్చునది వాని యెముకలకు కుళ్లు

సామెతలు 14:1 జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడ... బెరుకును.

సామెతలు 19:13 బుద్ధిహీనుడగు కుమారుడు తన తండ్రికి చేటుతెచ్చును భార్యతోడి పోరు ఎడతెగక పడుచుండు బిందువు లతో సమానము.

సామెతలు 21:9,19 గయ్యాళితో పెద్దయింట నుండుటకంటె మిద్దెమీద నొక మూలను నివసించుట మేలు. 19 ప్రాణము విసికించు జగడగొండిదానితో కాపురము చేయుటకంటె అరణ్యభూమిలో నివసించుట మేలు.

సామెతలు 25:24 గయ్యాళితో పెద్ద యింట నుండుటకంటె మిద్దెమీద నొక మూలను నివసించుట మేలు

సామెతలు 27:15,16 ముసురు దినమున ఎడతెగక కారు నీళ్లును గయ్యాళియైన భార్యయు సమానము 16 దానిని ఆపజూచువాడు గాలిని అపజూచువాని తోను తన కుడిచేత నూనె పట్టుకొనువానితోను సమా నుడు.

సామెతలు 31:10-31 గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యముకంటె

అమూల్యమైనది. 11 ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మకయుంచును అతని లాభప్రాప్తికి
వెలితి కలుగదు. 12 ఆమె తాను బ్రదుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని
కీడేమియు చేయదు. 13 ఆమె గొఱ్ఱబొచ్చును అవిసెనారను వెదకును తన చేతులార
వాటితో పనిచేయును. 14 వర్తకపు ఓడలు దూరమునుండి ఆహారము తెచ్చునట్లు ఆమె
దూరమునుండి ఆహారము తెచ్చుకొనును. 15 ఆమె చీకటితోనే లేచి, తన యింటివారికి
భోజనము సిద్ధపరచును తన పనికత్తెలకు బత్తెము ఏర్పరచును. 16 ఆమె పొలమును
చూచి దానిని తీసికొనును తాము కూడబెట్టిన ద్రవ్యము పెట్టి ద్రాక్షతోట యొకటి
నాటించును. 17 ఆమె నడికట్టుచేత నడుము బలపరచుకొని చేతులతో బలముగా
పనిచేయును 18 తన వ్యాపారలాభము అనుభవముచే తెలిసికొనును రాత్రివేళ ఆమె
దీపము ఆరిపోదు. 19 ఆమె పంటెను చేత పట్టుకొనును తన వ్రేళ్లతో కదురు పట్టుకొని
వడుకును. 20 దీనులకు తన చెయ్యి చాపును దరిద్రులకు తన చేతులు చాపును 21 తన
యింటివారికి చలి తగులునని భయపడదు ఆమె యింటివారందరు రక్తవర్ణ వస్త్రములు
ధరించిన వారు. 22 ఆమె పరుపులను సిద్ధపరచుకొనును ఆమె బట్టలు సన్నని నారబట్టలు
రక్తవర్ణపు వస్త్రములు. 23 ఆమె పెనిమిటి దేశపు పెద్దలతోకూడ కూర్చుం డును గవినియొద్ద
పేరుగొనినవాడైయుండును. 24 ఆమె నారబట్టలు నేయించి అమ్మునునడికట్లను వర్తకులకు
అమ్మును. 25 బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు ఆమె రాబోవు కాలము
విషయమై నిర్భయముగా ఉండును. 26 జ్ఞానము కలిగి తన నోరు తెరచును కృపగల
ఉపదేశము ఆమె బోధించును. 27 ఆమె తన యింటివారి నడతలను బాగుగా కని పెట్టును
పనిచేయకుండ ఆమె భోజనము చేయదు. 28 ఆమె కుమారులు లేచి ఆమెను
ధన్యురాలందరు చాలమంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించి 29 యున్నారు గాని
వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును. 30 అందము
మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొని
యాడబడును 31 చేసిన పనినిబట్టి అట్టిదానికి ప్రతిఫలమియ్యదగును గవునులయొద్ద ఆమె
పనులు ఆమెను కొనియాడును.

Pastor T. John Franklin
Church of Salvation, Healing, and Deliverance
COS-HAD.org